

రాయికల్ సర్పంచ్ కృష్ణయ్యకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

# బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

## షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 16 : బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామ సర్పంచ్ కృష్ణయ్య గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌లో ఇతర పార్టీల నుంచి వలసల జోరు కొనసాగుతున్నదన్నారు. అలాగే మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలంగౌడ్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ గెలుపులో భాగస్వాములమవుతామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఆశన్న పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

కొత్తూరు : బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని యువత నమ్ముతున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఎస్‌బీ పల్లికి చెందిన యువత జడ్పీటీసీ శ్రీలత ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ యువత భవితకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఐటీ మంత్రి కేటీఆర్ సారథ్యంలో ఎన్నో నూతన కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, కడాల శ్రీశైలం, పార్టీ గ్రామాధ్యక్షుడు కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువకులు

# ఇంటింటికీ సంక్షేమ పథకాలు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట, నవంబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని నవాబుపేట, దత్తాపూర్, మీనాపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో బీజేపీకి చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే ఎవరు సీఎం అవుతారో తెలియదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మాత్రం కేసీఆర్ సీఎం అవుతారని గుర్తు చేశారు. గ్రామాల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అభివృద్ధి జరిగిందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఇస్తున్న పింఛన్‌ను దశలవారీగా పెంచి ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం కేసీఆర్ హామీ ఇస్తే తప్పని సరిగా అమలు చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రశాంత్‌గౌడ్, రాంరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్, ప్రకాశం, కృష్ణారెడ్డి, ఖదీర్, శాంతికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

## విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి




మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బడంగ్‌పేట యువకులు

బడంగ్‌పేట, నవంబర్16 : ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయిస్తున్నాను.. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేటలోని యువకులు మంత్రి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. మంత్రి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 60వేల ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు 24లక్షల మందికి ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి లక్ష మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేశారని ఆమె ఆరోపించారు. కేంద్రంలో 60లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఎందుకు భర్తీ చేయడం లేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదో బీజేపీ నాయకుల దగ్గర సమాధానం లేదన్నారు. పెట్రోల్, డీ జిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు. బీజేపీకి ఎందుకు ఓట్లు వేయా లో బస్తీలలోకి వస్తున్న వారిని నిలదీయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సా ధ్యం అవుతుందన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్న వారి మాటలు నమ్మితే అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. పెండింగ్ పనులు ఆగిపోతాయన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నాయన్నారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను వీడి గులాబీ గూటికి

**బీఆర్ఎస్‌లో చేరికల జోష్**

- కారెక్కుతున్న ప్రతిపక్షాల నాయకులు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి, ఎమ్మెల్యేలు

# మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కా

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య

పరిగి, నవంబర్ 16 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం పరిగిలో దోమ మండలం దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య ఎమ్మెల్యే సమక్షంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. పరిగిలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, ఖుదావంద్‌పూర్ సర్పంచ్ గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హస్తంతో ఒరిగేది లేదు.. బీజేపీతో పనిలేదు..

## ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

కొడంగల్, నవంబరు 16 : హస్తం పార్టీతో ఒరిగేదేమీ లేదని, బీజేపీతో పని లేదని కార్యకర్తలకు అర్థం కావడంతో బీఆర్ఎస్‌లో రోజూ వారీగా చేరికల జోరు కొనసాగుతున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో బొంరాస్‌పేట మండలంలోని గాజులకుంట తండా, గట్టేగాని తండా, కొడంగల్ మండలంలోని అన్నారం, మైసమ్మతండా, పోచమ్మతండాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 300 మంది ఆ పార్టీలను వీడి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న జోరు చేరికలతో గులాబీ దళంలో నూతనోత్సాహం.. ప్రతిపక్షాల్లో ఆందోళన రేకెత్తుతున్నదన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో కాంగ్రెస్ ఖాళీ అయ్యిందని, త్వరలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కనుమరుగు కావడం తప్పదన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. ప్రజల్లో పూర్తి విశ్వాసం ఏర్పడి స్వచ్ఛందంగా గులాబీ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలు రేవంత్‌రెడ్డికి రెండుసార్లు అవకాశం ఇచ్చినా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. కొడంగల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.